విశాలాంధ్ర

ప్రకాశం | బాపట్ల

శుక్రవారం 03 జనవరి 2025 8 పేజీలు

పేదల మనిషి 'అంజయ్య'

- జిల్లాలో సీపీఐ నిర్మాణంలో కీలక పాత్ర
- దళితుల పక్షాన నిలిచి తాగునీటి ఉద్యమాన్ని నడిపిన మహోన్నత వ్యక్తి
- కూలి రేట్ల పెంపులో పెత్తందారులపై సమ్మె
- నేటి తరానికి ఆయన జీవితం ఆదర్శనీయం
- నల్లూరి అంజయ్య శత జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశంలో పలువురు వక్తలు

విశాలాంధ్ర-ఒంగోలు : పుట్టింది ధనిక కుటుంబంలోనైనా పేదల పక్షాన నిలిచి అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి కామ్రేడ్ నల్లూరి అంజయ్య అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆదర్శనీయుడు, నిస్వార్థ కమ్యూనిస్టు, సాయుధ పోరాట యోధుడు నల్లూరి అంజయ్య శత జయంతి ఉత్సవాల నిర్వహణ సన్నాహక సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుజ్జుల ఈశ్వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిగా బనారస్‌లో కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడైన అంజయ్య, అక్కడ జరిగిన మత కల్లోల కారణంగా స్వగ్రామమైన కొత్తపల్లి వచ్చారన్నారు. కొత్తపల్లితో పాటు చుట్టు గ్రామాలలోని యువతను కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులయ్యాలా పార్టీ నిర్మాణానికి తోడ్పడ్డాడరని తెలిపారు. రాత్రి పాఠశాలలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. గ్రామంలోని హరిజనవాడకు మంచినీటి సమస్య వచ్చిన సందర్భంలో దళితులకు అండగా నిలిచి చెరువులోని తాగినీరు తీసుకునేలా దళితుల పక్షాన నిలిచాడు అన్నారు. ఈ సందర్భంలో గ్రామ పెత్తందారులతో పెద్ద యుద్ధమే జరిగిందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ కార్మికుల కూలీల పెంపులో ప్రముఖ పాత్ర పోషించారు అన్నారు. జిల్లా పార్టీ కార్యదర్శిగా అనేక సంవత్సరాలు పాటు పనిచేసిన నల్లూరి అంజయ్య జిల్లాలో పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడు అన్నారు. జిల్లా వ్యాప్తంగా నల్లూరి అంజయ్య శతజయంతి ఉత్సవాలను జరపటమే కాకుండా, అంజయ్య జీవిత చరిత్రను నేటి యువతకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీపీఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) మాట్లాడుతూ నల్లూరి అంజయ్య పార్టీకి చేసిన సేవలను గుర్తుపెట్టుకుని పెద్దకొత్తపల్లి గ్రామ ప్రజలు గ్రామంలో అంజయ్య

మిగతా 2 లో ...

నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : పొదిలి సర్కిల్ పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు కొనకనమిట్ల మండలం, బచ్చలకూరపాడు గ్రామానికి చెందిన కాసు వెంకటేశ్వర రెడ్డి (ఎన్ఆర్ఐ) అనే వ్యక్తి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ కి అత్యాధునిక సాంకేతికత కూడిన ఒక డ్రోన్ డిజెఐ ఎఐఆర్ 3 ఎస్‌ను అందచేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్మార్ట్ పోలీసింగ్ విధానంతో ముందుకు సాగుతున్న ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో ఒక ఎన్ఆర్ఐ వ్యక్తి తన స్వదేశానికి సేవ చేసే ఉద్దేశంతో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను స్పాన్సర్ చేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ డ్రోన్స్ ద్వారా లా అండ్ ఆర్డర్, నేర నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్

మిగతా 2 లో ...

ఒంగోలులో ఉచిత ఇసుక డిపో 4 లో..

పింఛన్ల పంపిణీలో అవినీతి వద్దు

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో దివ్యాంగుల పెన్షన్లు పంపిణీపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యద్దనపూడి మండలం పూనూరు గ్రామంలో పెన్షన్‌లపై జరిగిన సర్వేపై ఆరా తీశారు. జిల్లాలో ప్రతినెలా పింఛన్ల క్రింద రూ.95 కోట్లు ఖర్చవుతుందన్నారు. పూనూరు గ్రామంలో జరిగిన సర్వే మాదిరిగా జిల్లా మొత్తం సర్వే జరిపితే సుమారు 18 శాతం పింఛన్లు తగ్గుతాయన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీపై ఆరా తీశారు. పింఛన్ల పంపిణీపై ఐ.వి. ఆర్.ఎస్ ద్వారా రాష్ట్ర మొత్తం మీద సమీక్ష నిర్వహించారన్నారు. జిల్లాలో పింఛన్ల పంపిణీలో అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని 13 శాతం మంది తెలిపారన్నారు. 9 శాతం మంది ఇంటి వద్ద పెన్షన్లు ఇవ్వడం లేదని, 11శాతం మంది పింఛన్ అందించిన అధికారి ప్రవర్తన బాగోలేదని తెలిపారన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయి అధికారులు వారి మండలాలలో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి అవి నీతికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా కో-ఆర్డినేటర్, ఆసుపత్రిల సేవా అధికారి శేష కుమార్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో దేహధారుడ్య పరీక్షలు 2లో

అంతర్‌రాష్ట్ర నేరస్తుల అరెస్టు

- డిజిటల్ అరెస్ట్ పేరుతో ఓ వ్యక్తి నుంచి రూ.74 లక్షలు బదిలీ
- నేరగాళ్లపై 18 రాష్ట్రాల్లో కేసులు
- రూ.12 కోట్లు మోసం చేసినట్లు గుర్తింపు
- ఇరువురు అరెస్ట్ మరో ఇరువురి కోసం గాలింపు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ తుషార్‌డూడి

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : డిజటల్ అరెస్టు పేరుతో మోసం చేస్తున్న కేటుగాళ్లకు బాపట్ల పోలీసులు ఎట్టికేలకు చెక్ పెట్టారు. 18 రాష్ట్రాల్లో 43 పోలీస్ స్టేషన్‌ల పరిధిలో కేసులు నమోదు అయ్యాయి. బాపట్ల జిల్లా చుండూరు మండలంకు చెందిన ఓ వ్యక్తిని డిజిటల్ అరెస్ట్ అంటూ మోసం చేసిన ఘటనపై ఇరువురిని అరెస్ట్ చేసి కోర్టుకు పంపినట్లు ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రేపల్లె సబ్ డివిజన్ చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వేటపాలెం గ్రామానికి చెందిన గౌంధి విశ్రాంత ప్రొఫెసర్ లక్ష్మివరప్రసాద్ రావు అనే వ్యక్తిని సోషల్ మీడియా ద్వారా సిబిఐ ఆఫీసర్ అని చెప్పి అతనిపై మనీ లాండరింగ్ కేసు నమోదు అయిందని బెదిరించారు. కేసు నుండి బయట పడాలంటే డబ్బులు ఖర్చు అవుతాయని బెదిరించి మోసపూరితంగా పలు దఫాలుగా రూ.74 లక్షల నగదు వేయించుని మోసం చేశారని గత ఏడాది డిసెంబర్ 03వ తేదీన చుండూరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసిన వెంటనే జిల్లా టెక్నికల్ బృందం బ్యాంకు వారితో చర్చించి రూ. 17, 90,680 నగదును బదిలీ కాకుండా నిలుపుదల చేసినట్లు తెలిపారు. మిగతా నగదు 5 బ్యాంకు అకౌంట్‌లకు వాటి నుండి వేరువేరు అకౌంట్‌లకు నగదు బదిలీ జరిగిందన్నారు. ఆకాష్ కులహరి, శివప్రసాద్, రమేష్, షర్వాన్‌కుమార్‌లుగా గుర్తించి వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరు రాజస్తాన్, ముంబాయిలలో ఉన్నట్లు గుర్తించామన్నారు.

- కేసు చేదించిన విధానం

వరుసగా జరుగుతున్న డిజిటల్ అరెస్ట్ తరహా సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకొని

మిగతా 2 లో ...

ఈశ్వరయ్యను సత్కరించిన సీపీఐ ప్రకాశం జిల్లా సమితి

విశాలాంధ్ర-ఒంగోలు : ఇటీవల కాలంలో చైనా పర్యటనను విజయవంతంగా ముగించుకొని వచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్యను సీపీఐ ప్రకాశం జిల్లా సమితి సత్కరించింది. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో గురువారం సీపీఐ ప్రకాశం జిల్లా సమితి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్యే నారాయణ, కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, కే వీరారెడ్డి, వి.హనుమారెడ్డి, డి.శ్రీనివాస్, ఎం విజయ, సయ్యద్ యాసిన్, సయ్యద్ మౌలాలి, నల్లూరి మురళి, కొత్తకోట వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సన్నిబోయిన రామాంజనేయులు ఘనంగా సత్కరించారు.

సంఘం మిల్క్ డైరీ షాపు ప్రారంభించిన ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి పట్టణంలోని సూరపురెడ్డి గోపాల్ రెడ్డి సంఘం మిల్క్ డైరీ షాపును సోమవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా సంఘం మిల్క్ డైరీ షాప్ ను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, గాయం కృష్ణారెడ్డి,టీడీపీ నాయకులు ఫిరోజ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, పాల్గొన్నారు.

పేరెంట్స్ కమిటీకి శిక్షణ

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి గవర్నమెంట్ హై స్కూల్ నందు గురువారం పేరెంట్స్ కమిటీ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ డివిఎల్ నరసింహారావు, కే. శివాజీ, ఆర్పీలుగా ఎ వీరారెడ్డి, యాకోబ్, వ్యవహరించారు. ఈ కార్యక్రమం పేరెంట్స్ కమిటీ యొక్క ప్రాముఖ్యతను, బడిలో పిల్లల్ని ఎలా అభివృద్ధి పథంలో నడిపించాలి,డ్రాప్ పౌట్స్ ఎలా నిర్మూలించాలి, విద్య తోడ్పాటునందిస్తూ, పాఠశాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలని అంశాలపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు గెలాక్సీ అధినేత బదరీ నారాయణ, చలవాది రమేష్, నూనె హేమ సుందరం పాల్గొని విద్యా కమిటీకి చైర్మన్లు ఎలా ఉండాలి అనే విషయం మీద ప్రసంగించడం జరిగింది. బద్రి నారాయణ గవర్నమెంట్ పాఠశాలకు అందించిన చేయూతను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.

పేదల మనిషి 'అంజయ్య'

(మొదటిపేజీ తరువాయి)

స్థూపంతో పాటుగా, వేదికను ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా హరిజనవాడ ప్రజలు తమ కాలనీకి అంజయ్య నగర్ గా పేరు మార్చుకున్నారు అన్నారు. కామ్రేడ్ అంజయ్య పేరు సిపిఐ జిల్లా చరిత్రలో చెరగని ముద్ర అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ నల్లూరి అంజయ్య శత జయంతి ఉత్సవాలతో పాటు, సిపిఐ శత జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు కే వీరారెడ్డి, వి హనుమారెడ్డి, ఆర్ రామకృష్ణ, ఎం విజయ, సయ్యద్ మౌలాలి, పి ప్రభాకర్, సంతనూతలపాడు నియోజకవర్గ కార్యదర్శి నల్లూరి మురళి, ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో దేహధారుడ్య పరీక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు : పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఒంగోలు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నారు. 2వ తేదీన నిర్వహించిన పరీక్షలలో 600 మంది అభ్యర్థులకు గాను 247 మంది అభ్యర్థులు బయోమెట్రిక్‌కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. గ్రౌండ్‌లో సీసీ కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశ కల్పించే దళారీలు మాటలు నమ్మవద్దన్నారు. 247 అభ్యర్థులు గురువారం హాజరయ్యి పాల్గొనగా, 188 మెయిన్స్ కొరకు అర్హత సాధించగా వివిధ పరీక్షలలో 59 మంది డిస్ క్వాలిఫై అయ్యారు.

అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : 2025వ సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ సమన్వయంతో, పరస్పర సహకారంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని పలు విభాగాల ఉద్యోగులు గురువారం ప్రకాశం భవనములో కలెక్టరును మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కనిగిరి శాసనసభ్యులు . ఉగ్ర నరసింహారెడ్డి, జాయింట్ కలెక్టర్ .ఆర్.గోపాలకృష్ణ , డి.ఆర్.ఓ. .బి.చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ .సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఒంగోలు ఆర్డీఓ కె.లక్ష్మీప్రసన్న, కనిగిరి ఆర్డీఓ .కేశవర్ధన్ రెడ్డి, ఇతర అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, చీమకుర్తిలోని బధిరుల పాఠశాల విద్యార్థులు, పలు ఇతర పాఠశాలల విద్యార్థులు ఉన్నారు. అధికారులు తెచ్చిన కేకును కలెక్టర్ కట్ చేశారు. ఒంగోలు ఆర్డీవో, కలెక్టరు ఈ సందర్భంగా పరస్పరం కేకు తినిపించుకున్నారు. జాయింట్ కలెక్టర్‌ను కూడా ఆయన చాంబర్లో వివిధ శాఖల ఉన్నతాధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

కందిపంట పరిశీలన

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని ఒందుట్ల, పూసలపాడు గ్రామాలలో మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కంది పైరును పరిశీలించారు. కందిలో వచ్చే మారుకా మచ్చల పురుగును గమనించి, నివారణకు వేప నూనె 1500 పీపీఎం 5ఎంఎల్ 1లీటరు నీటితోపాటుగా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటరు నీటికి గానీ క్లోరాంట్రినిప్రోల్ 0.4 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ విస్తరణాధికారి శేషగిరి, వ్యవసాయ విస్తరణాధికారి నారా ఆది గణేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్, రైతులు పాల్గొన్నారు.

అంతర్‌రాష్ట్ర నేరస్తుల అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

చుండూరు కేసును సవాలుగా తీసుకున్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి కేసు చేదనకు బాపట్ల ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలోని టెక్నికల్ బృందం ఇచ్చిన సమాచారం మేరకు చుండూరు సిఐ నేతృత్వంలో ఒక బృందంను రాజస్థాన్ రాష్ట్రానికి, ఆర్.ఐ శ్రీకాంత్ నేతృత్వంలో మరొక బృందంను ముంబాయికి పంపించారు. రాజస్థాన్ వెళ్ళిన బృందం కేసులో మూడోవ నిందితుడు రమేష్‌ను పట్టుకుని అతని వద్ద రూ.2 లక్షలు ,షర్వాన్ కుమార్ ను పట్టుకుని అతని వద్ద రూ.5లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇరువురి బ్యాంక్ ఖాతాలను పరిశీలించగా దేశంలోని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా, వెస్ట్ బెంగాల్, గుజరాత్, తెలంగాణ, రాజస్థాన్ మొత్తం 8 రాష్ట్రాలలోని 12 పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సైబర్ నేరాలకు పాల్పడినట్లు తెలిసిందన్నారు. వీరి లో షర్వాన్‌కుమార్ మొత్తంగా 6 కేసులలో రూ.15 లక్షలు రమేష్ 7 కేసులలో రూ. 35 లక్షలు తమ ఎకౌంట్ లకు డబ్బులు వేయించుకున్నట్లు గుర్తించామన్నారు. వీరి ఇద్దరి వద్ద నుండి చుండూరు కేసుకు సంబంధించి రూ. 7 లక్షల నగదు బదిలీ జరగగా ఆ కేసుకు సంబంధించి 7 లక్షలను రికవరీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రెండవ బృందం మహారాష్ట్రలో సైబర్ ముద్దాయిల కోసం గాలిస్తున్నారన్నారు. కేసును సవాలుగా తీసుకుని ఆలస్యం చేయకుండా ఐటీ కోర్ బృందం జిల్లా పోలీసుల నేతృత్వంలో ప్రత్యేక బృందాలతో ముద్దాయిల వద్ద నుండి రూ.7 లక్షలు రికవరీ చేసి నేరగాళ్ల అకౌంట్‌లో సుమారు రూ. 17,90,680 నగదును స్తంభింపచేసి ముద్దాయిల నుండి వివిధ బ్యాంకులకు చెందిన 24 ఏటిఎం కార్డులు, 11 చెక్‌బుక్‌లను, 4 మొబైల్ ఫోన్‌లను సీజ్ చేశామని తెలిపారు. వీరిపై దేశంలో 8 రాష్ట్రాలలో 12 పోలీస్ స్టేషన్‌లలో 13 సైబర్ ఫిర్యాదులు నమోదైయ్యాయని రూ. 50 లక్షలు మోసానికి పాల్పడినట్లు గుర్తించినట్లు తెలిపారు. చుండూరు కేసులో డబ్బులు బదిలీ అయిన నిందితుల 5 ఖాతాలను విచారణలో భాగంగా ఎన్‌సీఆర్‌బి పోర్టల్‌లో పరిశీలించినప్పుడు వీరిపైన 18 రాష్ట్రాల్లోని, 39 జిల్లాల్లోని, 43 పోలీస్ స్టేషన్‌లలో సుమారు రూ.10 కోట్ల రూపాయలను మోసం చేసినట్లు కేసులు గుర్తించామన్నారు. నిందితుల 5 ఖాతాలలో సుమారు రూ.12.30 కోట్ల నగదు బదిలీలు జరిగినట్లు గుర్తించామని దర్యాప్తు కొనసాగుతుందని, మిగతా ముద్దాయిలను కూడా త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

- డిజిటల్ అరెస్టులు ఉండవు...నమ్మొద్దు

డిజిటల్ అరెస్ట్ అనేది లేదని, భయభ్రాంతులకు గురై అపరిచితులను నమ్మి మోసపోవద్దని, సైబర్ నేరస్తులు రక రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, ఇటువంటి మోసాలను అరికట్టేందుకు నిత్యం పోలీస్ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలు గమనించాలని ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930కు కాల్ చేస్తే సహాయం చేసేందుకు బాపట్ల జిల్లా పోలీస్ శాఖ సాంకేతిక బృందం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటారని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.

- అభినందించిన ఎస్పీ

క్లిష్టమైన కేసును చాలెంజ్‌గా తీసుకుని అంతరాష్ట్ర నేరగాళ్లను అరెస్టు చేసిన పోలీస్ అధికారులను సిబ్బందిని ఎస్పీ తుషార్‌డూడి అభినందించారు. చుండూరు సిఐ శ్రీనివాసరావు, ఐటీ కోర్ ఎస్సై నయబ్‌రసూల్ ఆర్ఐ టి.శ్రీకాంత్, ఐటీకోర్ కానిస్టుబుల్ డి.తబిత, చుండూరు కానిస్టేబుల్ సుధీర్‌బాబులను ఎస్పీ అభినందించి ప్రశంస పత్రాలు నగదు బహుమతి అందజేశారు.

నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహణకు, దొంగల్ని గుర్తించడం, పారిపోతున్న వారిని ఛేజ్ చేయడం, పలు బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు/ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట, అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, చైన్ స్నాచింగ్, చోరీలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చన్నారు. హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, డ్రగ్స్ విక్రయం/సేవించడం, మారుమూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రోన్లతో కవర్ చేసిన విజువల్స్ సేవ్ చేస్తాయని తెలిపారు. కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుంటుందన్నారు.

ప్రస్తుతం 12 డ్రోన్లు ఎగురవేస్తున్నామని, త్వరలోనే జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రోన్లు ఎగురవేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, పొదిలి సిఐ టి.వెంకటేశ్వర్లు, కె.కె.మిట్ల ఎస్సై రాజ్ కుమార్, తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రెవెన్యూ సదస్సులలో ఇచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గార్లదిన్నె గ్రామంలో గల సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాయకులు ప్రజల భూములను స్థలాలను ఆక్రమించుకొని ఒకరి భూములు ఒకరి పేరు మీద ఆన్లైన్ ఎక్కించుకొని రెడ్ మార్కులు పెట్టి ప్రజలను ఇబ్బందులు గురి చేశారన్నారు. ఎవరైనా ఒకరి భూములను స్థలాలను ఆక్రమణకు పాల్పడితే అటువంటి వారిపై భూ గ్రాబింగ్ చట్టం ద్వారా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందుకు ప్రణాళికలను ప్రభుత్వం రూపొందిస్తుంది అన్నారు. గత ప్రభుత్వము విద్యుత్ ఛార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై భారం మోపిందని అంతేకాకుండా ప్రభుత్వ ఖజానాను లూటీ చేసి సిగ్గు లేకుండా ధర్నాలు చేస్తున్నారని అంతేకాకుండా సరిహద్దు రాళ్లపై జగన్ పేరు వేయించుకునేందుకు 1200 కోట్లు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారని మండిపడ్డారు వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండానే పూర్తయిందని ప్రారంభం చేయడం సిగ్గుమాలిన పని అన్నారు. ప్రజలకు న్యాయం చేస్తుందో ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి యువ నాయకుడు లోకేష్ బాబు రెవెన్యూ మంత్రి సత్య కుమార్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల టిడిపి అధ్యక్షుడు ఏం బాబురావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి, టిడిపి నాయకులు వరి కూటి వెంకటరామిరెడ్డి, కనకం నరసింహారావు తాటి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఏదుపాటి వెంకటలక్ష్మి నారాయణ చౌదరి, తెలుగు యువత నాయకులు పెరికేసుకుదేవ్ బూత్ మువ్వా కాటమరాజు జవ్వాజి భాషాపతి నాయుడు, కుందూరు కాశిరెడ్డి భీమాంజనేయరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి అంకాల రోశయ్య కిలారు భొంతయ్య, సల్మాన్ తాసిల్దార్ ఆవుల సురేష్ ,ఎంపీడీవో ఈశ్వరమ్మూర్తి, శ్రీదేవి ఆర్ఐ వీఆర్వోలు అర్జీదారులు పాల్గొన్నారు..

నాయకులు సమన్వయంతో పనిచేయాలి

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండల టిడిపి మండల స్థాయి నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీకి మంచి పేరు తీసుకు రావాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గార్లదిన్నె గ్రామంలోని కుందూరు కాశిరెడ్డి గృహం వద్ద జరిగిన కొనకనమిట్ల మండల టీడీపీ నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామాల్లోని ప్రజలకు వద్దకు తీసుకుపోయి వారి సమస్యలను పరిష్కారానికి అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. తొలుత గత డిసెంబర్ 31వ తేదీన మృతి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు అంధులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : లూయి బ్రెయిలీ జన్మదినోత్సవం ను పురస్కరించుకుని శుక్రవారం డి ఆర్ ఎం ప్రభుత్వ పాఠశాలలో అంధులకు ప్రత్యేక ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభా వంతుల హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు (జెడీఏ) జి అర్చన తెలిపారు. అదేవిధంగా ఈనెల 4న పి జి ఆర్ ఎస్ సమావేశపు మందిరంలో లూయి బ్రెయిలీ జయంతిని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అంధులు ఆటల పోటీలు, జయంతి వేడుకలలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు.

కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి ప్రసాద రావు కోరారు. తాళ్లూరు-1,2 రైతు సేవా కేంద్రాల పరిధిలో గురువారం కంది పొలాలను పరిశీలించారు. పూత పిందే దశలో ఉన్న పొలాలలో తగిన జాగ్రత్తలు పాటించాలని నివారణకు ఉపయోగించాలని మందులను తెలిపారు. విఏఏ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లింగంగుంట్ల దాసల్లపల్లిలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని దాసల్లపల్లిలో గ్రామ రెవెన్యూ సదస్సు సోమవారం మండల తహసీల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రారంభించారన్నారు. అందుకు కావున ప్రతి రైతు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య, పెంచికల రామకృష్ణ,గ్రామ పార్టీ అధ్యక్షులు గట్ల కృష్ణారెడ్డి, మరియు రెవెన్యూ అధికారులు,సర్వేయర్ కాకర్ల రమణయ్య, వీఆర్వో పురుషోత్తం మరియు అంగన్ వాడి టీచర్స్ మహిళలు, అర్జీదారులు, మరియు తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల పరిధిలోని పోతవరం గ్రామంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై నాగులుప్పలపాడు పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పక్కా సమాచారంతో తన సిబ్బందితో దాడులు నిర్వహించి,చాకచక్యంగా ఐదుగురు జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు. జూదరుల వద్దనుండి రూ.2,160/- నగదును స్వాధీన పరుచున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ దాడులలో ఎస్సైతో పాటు కానిస్టేబుల్ తిరుపతి రెడ్డి, హొంగార్డు శివ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలకు శాశ్వతంగా పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని దోర్నాల తహసీల్దార్ కే.శాంతి తెలిపారు. గురువారం మండలంలోని బొమ్మలాపురం గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలనుంచి 17 అర్జీలను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. అసైన్మెంట్ భూములకు పట్టాలు కావాలని పాస్ పుస్తకాలు దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో తాసిల్దార్ కే శాంతి, సర్వేయర్ సురేష్, వీఆర్వోలు కోటయ్య, శ్రీను, చెన్నయ్య, ఏడుకొండలు, సునీత, రవి, జ్ఞాన ప్రకాష్ రావు, శామ్యూల్, టిడిపి నాయకుడు షేక్ సమద్, రెవెన్యూ అధికారులు సచివాలయ సర్వేలు, తదితరులు పాల్గొన్నారు.

'రామచంద్రయ్య'ని పరామర్శించిన 'బొత్స'

విశాలాంధ్ర-సీఎస్పురం : కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పెద్ద అల్లుడు, రామచంద్రయ్య కుమారుడు చెన్నంశెట్టి విష్ణుస్వరూప్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. గురువారం మాజీ విద్యాశాఖ మంత్రి, వైసీపి శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కడపలోని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య నివాస గృహానికి వెళ్లారు. సి.రామచంద్రయ్య, కదిరి బాబురావులను పరామర్శించారు. ఇలాంటి సమయంలో కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ఇరువురిని ఓదార్చారు. విష్ణు స్వరూప్ అకాల మరణం పట్ల సంతాపం తెలియజేశారు.

పాఠశాల యాజమాన్య కమిటీ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : పాఠశాల యాజమాన్య కమిటీలు పాఠశాల అభివృద్ధికి నిత్యం తోడ్పాటు అందిస్తూ సహకరించాలని మండల విద్యాశాఖాధికారి జి.సుబ్బయ్య కోరారు. స్థానిక వికే ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్ఎంసీ చైర్మన్లకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యా శాఖాధికారి జి.సుబ్బయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న బడి ఈడి పిల్లలు అందరూ బడిలో ఉండేలా చూడాలని కోరారు. దివ్యాంగత్వంతో అయిన ఇతర కారణాలతో ఏదైనా బడిలో లేకుండా ఉంటే, ఇతర గ్రామాలకు వలస వెళ్లి ఉంటే తగిన సూచనలు చేసి చదవు కొనసాగించాలని చెప్పారు. కమిటీలో రోజుకు ఒకరి చొప్పున భోజనాన్ని పరిశీలి చటం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మరింత మెరుగుగా అందించేలా చూడటం, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొటం, వంట గ్యాస్, వంట గది నిర్మాణానికి సహకరించటంచ స్థానికంగా లభించే ఆకుకూరలు, పండ్లు పిల్లలకు అందించం, శుభ్రమైన మంచి నీరు సరఫరా అయ్యేలా చూడటం, పిల్లలకు అవగాహన పెంచేందుకు ప్రతి సందర్భంలో స్వచ్ఛ పాఠశాల గురించి వివరించటం, స్వచ్ఛంద సంస్థల సహాయం, సహకారంతో మరింత అభివృద్ధి చెందింటం, ప్రత్యేక సందర్భాలతో ప్రముఖులచే విద్యార్థులకు ప్రశంశా పత్రాలు అందింటం వంటివి చేసేందుకు సహకరించాలని కోరారు. ఎంఈఓ -2 సుధాకర రావు మాట్లాడుతూ పాఠశాలలకు తరచూ గైర్హజరు అయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి హాజరు శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వికే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేష గిరిరావు, పలు పాఠశాలల హెచ్ఎంలు నాగ రాజు, నరసింహా రావు, 45 పాఠశాలల హెచ్ఎంలు, ఎస్ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

'పేస్'లో యోగా, మెడిటేషన్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులకు యోగా మరియు మెడిటేషన్‌పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. సభకు ముఖ్య అతిథిగా ప్రముఖ వక్త యం.బాలకృష్ణ హాజరయ్యారు. విద్యార్థిని విద్యార్థులకు యోగా, మెడిటేషన్ చేయుట వలన కలిగే ఉపయోగాల గురించి తెలియజేశారు. ప్రతి రోజు యోగా చేయుట వలన ఏకగ్రతను పొందవచ్చునని చెప్పారు. ప్రతి మనిషి చేసేటువంటి పనిలో ఏకగ్రత అవసరం అవుతుందని చేసే పని ఏకగ్రత్తతో చేయుట వలన ఆ పని విజయవంతం అవుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎం.శ్రీధర్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి.కోటిరెడ్డి, తపేస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికే మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గిరిజన పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు : 2025 నూతన సంవత్సరాని పురస్కరించుకొని గిరిజన ప్రజా పోరాట సమితి రూపొందించిన ట్రైబల్ విజన్ ఉద్యమ క్యాలెండర్‌ను ఒంగోలులో మంచి పుస్తకం కార్యా లయం నందు ఆవిష్కరించడం జరిగింది. ప్రజాసంఘాలు, బహుజన సమాజ్ పార్టీ, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టి.వెంకటస్వామి, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ దాసరి సుందరం, ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, కొప్పర్తి నరసింహారావు, యానాది యువజన సంఘం రాష్ట్ర నాయకులు యాకసిరి జాలయ్య, అంజిబాబు, గిరిజన ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పెరం సత్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ శ్రీను, జిల్లా అధ్యక్షుడు దేవరకొండ వెంకటరమణ గిరిజన నాయకులు చేవూరి వెంకటే శ్వర్లు, బహుజన నాయకులు కన్నన్న పాల్గొన్నారు,

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ కిషోర్ రెడ్డి ఆశ భావ వ్యక్తం చేశారు. మంగమూరు కామేపల్లివారి పాలెం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంగమూరు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి హాజరై సుమారు 100 మంది విద్యార్థిని విద్యా ర్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మంగమూరు బ్యాంక్ సిబ్బంది ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వర రెడ్డి సిహెచ్ నరసింహారావు విరంగారావు రాజ్య లక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంగోలులో ఉచిత ఇసుక డిపో

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పిలుపునిచ్చారు. ఒంగోలు కొప్పోలు రోడ్డులోని నూతన బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన ఒంగోలు ఇసుక డిపోను స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ప్రారంభించారు. ఫ్యూచర్ ట్రాన్స్‌కు చెందిన కంపెనీ వేలం పాట ద్వారా ఇసుక డిపోను దక్కించుకుంది. ఇందుకు సంబంధించి నిర్వాహకులు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇసుక రీచ్‌లు ఉన్న నియోజకవర్గాలు, ప్రాంతాల్లో ఉచితంగా ఇసుక ఇస్తున్నట్లు తెలిపారు. ఒంగోలులో ఇసుక రీచ్ లేకపోవడంతో టెండర్ ద్వారా ఫ్యూచర్ ట్రాన్స్ ఇక్కడ డిపో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నెల్లూరులోని పెన్నా నది రీచ్ ను ఒంగోలు ఇసుక డిపోకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇసుక పాలసిని పారదర్శకంగా అమలు చేయాలని దామచర్ల జనార్ధన్ రావు నిర్వాహకులకు సూచించారు. మైనింగ్ శాఖ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇసుక రీచ్‌ల వద్ద నుంచి ఉచిత ఇసుక పొందవచ్చని, అయితే వాటికి సంబంధించిన లోడింగ్, అన్ లోడింగ్, మెయింటేనెన్స్ కింద కింద స్వల్పంగా చార్జీలు వసూలు చేస్తున్నట్లు వివరించారు. టన్నుకు 920 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, ప్రాంతీయ రవాణాశాఖ అధికారి సుశీల, టీడీపీ నాయకులు మదన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాలలో మండల స్థాయి స్కూల్ మేనేజిమెంట్ కమిటీ ఒకరోజు శిక్షణా తరగతులు భాగంగా మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సిఎంసి సభ్యులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ కీలకం అని, ప్రతి కార్యక్రమంలో తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధిలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమం మండల విద్యా శాఖ అధికారి 2 ఎం.కొండలరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కార్యక్రమం లో పాల్గొనాలని డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పరివేక్షణ చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్‌పిలుగా శ్రీనివాసులు, పి.వీరబ్రాద్రారెడ్డి. ఏడుకొండలు, ఉపాధ్యాయులుతో పాటు సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.

బడి బయటి పిల్లలను గుర్తించి బడిలో చేర్పించండి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండలంలోని వేములపాడు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.నాగలక్ష్మి పిలుపునిచ్చారు. మండలంలోని చిలకపాడు చంద్ర పాలెం గ్రామాల్లో గురువారం జరిగిన కిషోరి వికాస కార్యక్రమానికి పాల్గొని ఆయా విద్యార్థులు తల్లితండ్రులతో సమీక్షించారు. 11 నుండి 18 సంవత్సరాల లోపు గల పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులు గ్రామస్తులు ప్రతి ఒక్కరు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. వారు ఆసక్తిగల వృత్తులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి వారి విద్యా అభ్యున్నతకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. బాల కార్మిక వ్యవస్థకు దూరంగా వారిని ఉంచాలని కిషోరి బాలికల తల్లిదండ్రుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో కిషోరి బాలికలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా ఎస్ఎంసీలు పనిచేయాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఆదర్శవంతంగా ఎస్ఎంసీలు పనిచేయాలని యర్రగొండపాలెం ఎంఈఓ పి.ఆంజనేయులు అన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎస్ఎంసి శిక్షణాతరగతులు ఎంఇఓ 2 మల్లు నాయక్ ఆధ్వర్యంలో ఎంఇఓ1 ఆంజనేయులు పర్యవేక్షణలో నిర్వహించటం జరిగింది. ఎంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఎస్ఎంసీలు ఎప్పటికప్పుడు పాఠశాల సమస్యలు, పాఠశాలల పనితీరు పర్యవేక్షించాలనీ, విద్యార్థుల బంగారు బాటకు తల్లిదండ్రుల కృషి చాలా అవసరమని తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీలు ఆదర్శవంతంగా పనిచేస్తే ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ అవసరం వుండదనీ, మండలంలో దాదాపుగా అన్ని పాఠశాలలు ఇప్పటికే చక్కగా పనిచేస్తున్నాయనీ ఎస్ఎంసీల స్నేహపూర్వక వాతావరణం పాఠశాలల బలోపేతానికి దోహదం చేస్తుందన్నారు. విద్యా హక్కు చట్టం, పాఠశాల కమిటీ విధులు, విద్యా ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయడం, వంటి కార్యక్రమాలపై అవగాహనకి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంఇఓ 2 మల్లూనాయక్ మాట్లాడుతూ పాఠశాలలో అమలవతున్న పథకాలు, మౌళిక వసతుల పై తల్లిదండ్రుల కమిటీకీ అవగాహన వుండాలనీ, వాటిని అర్థం చేసుకుని స్నేహపూర్వక వాతావరణంలో పర్యవేక్షణ జరిపి మంచి మార్గనిర్దేశం చేయాలన్నారు. విద్యార్థులలో గైర్హాజరు తగ్గించుటకు తల్లి దండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలని తెలియచేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు, విద్యార్థికిట్లు, పరిశుభ్రత కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు తల్లిదండ్రుల కమిటీలు పర్యవేక్షణ చేయాల్సి వుంటుందన్నారు.

ముఠా కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ ముఠా కార్మికులకి సమగ్ర చట్టం అమలు చేయాలని గురువారం వెలిగండ్ల మండల కేంద్రంలో ముఠా వర్కర్స్ సమావేశం దేవరకొండ రవికుమార్ అధ్యక్షతన జరిగినది. సిఐటియు నాయకుల రాయల మాలకొండయ్య మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులైన ట్రాన్స్పోర్ట్ కార్మికుల జీవితాల్లో మార్పు రావాలని, కేరళ తరహాలో ఏపీలో ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కేంద్రంలోనూ పదివేల కోట్లు, రాష్ట్రములో 5000 కోట్లు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు ఖర్చు చేపట్టాలని, రాష్ట్రములో 40 లక్షల మంది ఇతర ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేస్తున్నారని, ట్రాన్స్పోర్ట్ రంగంలో సరుకులు దించటం ఎత్తటం వలన కార్మికుల ఆరోగ్యాలు చీనించుతున్నాయని, ప్రభుత్వం జోక్యం చేసుకొని సమగ్ర చట్టం అమలు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పని ప్రదేశాల్లో చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులు సోము కృష్ణారెడ్డి, కార్యదర్శి దేవరకొండ రవికుమార్, కోశాధికారి బొప్పరాజు మురళి, కమిటీ సభ్యులు కారంపూడి వెంకటస్వామి, కేపీర్ సాహెబ్, కారంపూడి లక్ష్మయ్య, రాయల నరసింహారావు, కాకర్ల సుందర రావు పాల్గొన్నారు.

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొమరోలు : నిరుపేద కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ బాధితులకు రూ.10,000 ఆర్థిక సాయం చేసి వారికి అండగా నిలిచారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలంలోని నల్ల బండబజార్లో ఎస్సీపాలెంలో నివసిస్తున్నటువంటి పల్లపాటి జోషఫ్‌ను నిరుపేద కుటుంబంగా గుర్తించి వారికి ఆర్థిక సహాయం చేయమని నల్ల బండ బజార్ పట్టణనివాసులు అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ టీం సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు మానవసేవయే మాధవసేవ అనే సేవాదృక్పథంతో స్పందించి వారి టీం సభ్యుల సహకారంతో పదివేల రూపాయలు పట్టణ నివాసుల సమక్షంలో డాక్టర్ బోనేనివెంకటేశ్వర్లు యాదవ్ బాధితునికి ఆర్థిక సహాయం అందచేశారు. గిద్దలూరు పట్టణం నల్లబండ బజార్ నివాసులు అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ టీం సభ్యుల ఆధ్వర్యం లో చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు మరువలేనివి అంటూ కొనియాడుతూ అమ్మ ఫౌండేషన్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్నటువంటి నిరుపేద విద్యార్థులు, వికలాంగులు ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకువస్తే వారికి మా అమ్మ ఫౌండేషన్ సేవా సంస్థ టీం సభ్యులందరం 24/7 అన్ని విధాలు గా అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ పంధన బోయిన భూపాల్, సభ్యులు బాలసుబ్బయ్య, నారాయణ, పెద్దన్న, రంగస్వామి, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో రిషిత జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పర్చూరు: ప్రవాంధ్రులు రిషత జన్మదిన వేడుకలు రోటరీ ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రిషిత కుటుంబానికి ఆశ్రమ నిర్వాహకులు నన్నా శివ ప్రసాద్, శివకుమారి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు తోకల కృష్ణమోహన్, కోమటి ఆంజనేయులు, సభ్యులు నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, నాగుబడి సుబ్బారావు, పోలిశెట్టి చంద్రం, పాబోలు వెంకన్న, కారుమూడి సుబ్బారెడ్డి, మున్నంగి వెంకటసుబ్బయ్య, గడ్డిపాటి శ్రీనివాసరావు, రావి సత్యనారాయణ, కాల్వ సత్యనారాయణ, రిషిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

'కనపర్తి'కి ఘన సన్మానం

విశాలాంధ్ర - యద్దనపూడి : టీడీపీ సీనియర్ నాయకులు కనపర్తి నాగేశ్వరరావును గ్రామ టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. గత పది సంవత్సరాల నుండి పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి ఏ కార్యకర్తకి కష్టం వచ్చినా నేను ఉన్నానంటూ ముందుకు వచ్చి ఆర్థికంగా భరోసా ఇస్తూ, కార్యకర్తలను కాపాడు కుంటూ వచ్చినందున,కార్యకర్తలు,నాయకులు అందరూ కలిసి ఆయన ఘనంగా సత్కరించారు. ఆయనను శాలువాతో సత్కరించి,మెమొంటోను అందజేసి కేక్ కట్ చేసి పుష్ప గుచ్చాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ,కొండల రాయుడు,సతీష్,సుధాకర్,అనుక్,జి.రాముడు,ప్రతాప్,అశోక్,కృపారావు,ఈశ్వర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధి

ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు

విశాలాంధ్ర - కర్లపాలెం : గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పరస్పరం సహకరించు కుంటేనే గ్రామాలు అభివృద్ధిలో రాణిస్తాయాని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలిపారు. మండలంలోని నల్లమోతువారిపాలెంలో జరిగిన గ్రామ సభలో ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు పంచాయతీ అధికారులు అదేవిధంగా అధికారులకు గ్రామస్తులు పరస్పరం సహకరించు కుంటే గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. పంచాయతీలో పని చేస్తున్న సచివాలయం సిబ్బంది పని తీరు అద్భుతంగా ఉంది అని గ్రామస్తులు తెలియ జేయటంతో సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తపరచి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సచివాలయ సిబ్బంది కి గ్రామస్తులకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు,టీడీపీ ఇన్‌ఛార్జి మునిపల్లె చిన్న,పంచాయతీ వార్డు మెంబర్ తాండ్ర పద్మావతి,బిసాబత్తుని నాగంజనేయులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజిలకు మరమ్మతులు

విశాలాంధ్ర - కారంచేడు : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు గురువారం కారంచేడు లోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీల పూడిక తీత పనులు జరుగుతున్నాయి.కాలువల పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం,డ్రైనేజీ వెడల్పు చేయించడం, అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు కారంచేడు పంచాయతీ సర్పంచ్ బాలిగ శివపార్వతీ తెలిపారు.

పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా

మేనేజమెంట్ కమిటీలు పని చేయాలి

మండల విద్యాశాఖ అధికారి బోదాటి సుధాకర్

విశాలాంధ్ర - అద్దంకి : పాఠశాలల అభివృద్ధి లక్ష్యంగా స్కూల్ మేనేజమెంట్ కమిటీలు పనిచేయాలని మండల విద్యాశాఖ అధికారి బోదాటి సుధాకర్ స్కూల్ మేనేజమెంట్ కమిటీలకు సూచించారు. గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో స్కూల్ కమిటీల ఛైర్మన్‌లకు,ప్రధాన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరిగింది.విద్యాహక్కు చట్టంలో భాగంగా పాఠశాలల అభివృద్ధి లక్ష్యంగా స్కూల్ మేనేజమెంట్ కమిటీల ఛైర్మన్లు పనిచేయాలని ఎంఈఓ సూచించారు.ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి ఛైర్మన్లు,సభ్యులసహకారం తీసుకొని పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.జిల్లా పరిశీలకులు శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో భాగం కావాలన్నారు.రిసోర్స్ పర్సన్స్ రాజా, హరినాథ్, రమణారెడ్డి తదితరులు ఎస్ఎంసి సభ్యుల విధులు బాధ్యతలను వివరించారు. శిక్షణ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యులు,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఎస్ఎంసి ఛైర్మన్లు,క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

5న జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలం మేదరమెట్లలో ఈ నెల 5న భ్రమర టౌన్‌షిప్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు భ్రమరా మేనేజింగ్ డైరెక్టర్ గల్లా రామచంద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మేదరమెట్లలోని గ్రోత్ సిటీలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.15000,ద్వితీయ బహుమతి రూ.10000,తృతీయ బహుమతి రూ.5000 అందిస్తున్నట్లు తెలిపారు.నూతన సంవత్సర, సంక్రాంతి సంబరాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆటల పోటీల వివరాలు గంగిరెద్దులు,హరిదాసులు పొంగళ్ళు,గాలిపటాలు కబడ్డీ పోటీలు బొమ్మల కొలువు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 8500248669, 8341894434 ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు.

యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఈ నెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు కాకినాడలో జరిగే యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని యూటీఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు జే.వినయ్ కుమార్,రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య అన్నారు.ఈ మేరకు గురువారం నిజాంపట్నంలో స్వర్ణోత్సవ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,విద్య శాఖ మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారని చెప్పారు.యూటీఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు గడిచిన నేపథ్యంలో కాకినాడలో 20 వేల మందితో జరగబోతున్న మహాసభలకు ఉపాధ్యాయులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు వై.శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి ఎండి హుస్సేన్,గౌరవాధ్యక్షులు సిహెచ్ గణేష్‌రావు, జిల్లా కౌన్సిలర్స్ డి.హరిబాబు,అబుల్ మాలిక్,కొండలరావు,సుభాని ఖాన్,ఓ.మహేశ్వరరావు,చెన్ను సందీప్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : విశాలాంధ్ర తెలుగు దినపత్రిక 2025 సంవత్సర క్యాలెండర్‌ను గురువారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించారు. మండలంలోని గార్లదిన్నె గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన నారాయణరెడ్డి విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర తెలుగు దినపత్రిక 1952లో సంవత్సరంలో ప్రారంభమై ఇప్పటివరకు ప్రజల సమస్యలపై అనునిత్యం పనిచేస్తుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి మండల టిడిపి నాయకులు కుందూరు కాశిరెడ్డి జవ్వాజి భాషాపతి నాయుడు భీమాంజనేయరెడ్డి వరికూటి వెంకట్రాంరెడ్డి కనకం నరసింహారావు ఏది బాటి వెంకట లక్ష్మీనారాయణ చౌదరి తెలుగు యువత నాయకులు పెరికేసుకుదేవ్ బోన్ మువ్వా కాటమరాజు కాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కొమ్ముబెంకటేశ్వర రెడ్డి కృష్ణారెడ్డి సల్మాన్ బొంతయ్య కొల్లూరు బ్రహ్మయ్య చిన్నారి కట్ల నీటి సంఘం అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి తహసీల్దార్ ఆవుల సురేష్ ఎంపీడీవో ఈశ్వరమ్మ యు ఆర్ డి శ్రీదేవి నాయకులు పాల్గొన్నారు.

మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - అద్దంకి : మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ కొరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు కె.ధనరాజ్ రైతులకు సూచించారు.గురువారం మండలంలోని కలవకూరు,సింగరకొండపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఉద్యాన అధికారి దీప్తి,ఏఈఓ కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయిబాబు, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

5న రాకేష్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - అద్దంకి : ఈనెల 5న విజయవాడలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న రాకేష్ ప్రమాణ స్వీకారం విజయవంతం చేయాలని పట్టణ టీడీపీ అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు ఆర్యవైశ్యులకు పిలుపునిచ్చారు.గురువారం స్థానిక గీతా మందిరంలో ప్రమాణ స్వీకార ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు శ్రీరామ్ నాగేశ్వరరావు,ఊటుకూరి రామకోటేశ్వరరావు,భోజన పల్లి సత్య నారాయణ,చుండూరి మురళి సుధాకర్,అత్తులు రమేష్ పాల్గొన్నారు.

జోషిబాబుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనికుడు జోషి బాబు అకాల మరణం అందరిని కలిచివేసింది అని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు.మాజీ సైనిక సంక్షేమ సంఘం తరుపున సభ్యులతో కలిపి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్పు నిచ్చారు.బాపట్ల మండలం కొండుబోట్లపాలెం గ్రామంలో అకాల మరణం చెందిన మాజీ సైనికుడు జాలాది జోషి బాబు పార్థివదేహంపై మువ్వన్నెల జెండా కప్పి,పూల మాలలతో ఘన నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషరెడ్డి,ట్రెజరర్ పువ్వాడ యల్లమంద,సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు,ఏమినేని చిన తిరుపతిరావు,అబ్దుల్ రజాక్,కృష్ణా రావు, బక్కా రామకృష్ణా రెడ్డి,డి.వెంకటేశ్వర్లు,బాలా వెంకట కృష్ణా రెడ్డి,కే. ఆంజనేయులు,షేక్ నిజాముద్దీన్,పీటా సారథి,బొలగాని శ్రీనివాసరావు,ధర్మా రెడ్డి,ఉమ్మారెడ్డి కృష్ణా ,మాజీ సైనికులు,,జాలాది శ్రీనివాసరావు,మార్పు అనంద్,యారం ఆనందరావు సహా గ్రామస్తులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్‌చాలీసా పారాయణం

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరులో వేంచేసి ఉన్న శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానంలో ధనుర్మాస సందర్భంగా దేవాలయంలో గత నెల 16వ తేది నుండి ఈనెల రెండవ తేది వరకు 18 రోజులపాటు నిత్యం సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు గీతా పారాయణం గీత 18 అధ్యాయములు హనుమాన్ చాలీసా విష్ణు సహస్రనామ పారాయణమును మహిళలు పాల్గొని పారాయణం చేశారు.ముగింపు సందర్భంగా గోదాదేవి కళ్యాణం అర్చకులు సత్యనారాయణ నిర్వహించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యములు కలుగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి దామా నాగేశ్వరరావు,ఆలయ కమిటీ చైర్మన్ రావు వారి వెంకట శివ ప్రసాదు పర్యవేక్షించారు.

యాచకులకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల : తోటి వారికి సాయం చేసే గుణం నేటి యువతలో పెరగాలని హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పేర్కొన్నారు. నూతన సంవత్సరం ప్రారంభం పురస్కరించుకుని బాపట్ల,చీరాల ప్రాంతంలోని సుమారు 150 మంది యాచకులకు హెల్పింగ్ హాండ్స్ టీం సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.రోడ్డు ఫుట్ పాత్ ప్రాంతాల్లో యాచకులుగా ఉన్న వారికి వారు తయారు చేసిన ఆహార పొట్లాలను, దుప్పట్లను పంపిణీ చేశారు. టీం సభ్యులు ప్రతిపాటి సాయికుమార్, మహేష్,వివేక్,సయ్యద్ అస్లాం,షేక్ సత్తార్,కోలారి మౌళి,ఎన్. ప్రభు, కిరణ్,తటపర్తి సూర్య,రాజా,సోము, తేజేష్,వినయ్,విరాట్, తరుణ్,నవీన్, వెంకటేష్ గోకుల్,జాద్సన్,పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ కొండెపి మార్కెట్ చైర్మన్ కోసం పాకులాట..

రేస్‌లో కర్ణ,కొండ్రగుంట

విశాలాంధ్ర-పొన్నలూరు : కొండపి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కోసం తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీ, జనసేన పార్టీ రేసులో ఉన్నారు. గతంలో కొండపి మార్కెట్ చైర్మన్‌కు టీడీపీ దామచర్ల ఆంజనేయులు మినిస్టర్గా ఉన్నప్పుడు పొన్నలూరు మండలంలో నాగిరెడ్డిపాలెం గ్రామం కు చెందిన గుమ్మల్ల మాలకొండయ్య రెండు పర్యాయాలు కొండపి ఏఎంసి చైర్మన్గా పదవిని చేపట్టారు. అలాగే అదే గ్రామానికి చెందిన అనుముల సాంబశివరావు పోతల రామారావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కాంగ్రెస్ గవర్నమెంట్ లో రెండు పర్యాయాలు ఏఎంసీ చైర్మన్ పదవిని చేపట్టారు. కొండపి ఏఎంసీ కుర్చీ కోసం ప్రస్తుతం కొండగుంట శ్రీనివాసులు, కర్ణ కోటిరెడ్డి రేసులో ఉన్నారు, కొండ్రగుంట శ్రీనివాసులు పొన్నలూరు మండలం ఎంపీపీగా చేశారు, డోలా బాల వీరాంజనేయ స్వామికి అత్యంత సన్నిధిలో ఆప్తులు, ఒక రకంగా చెప్పాలంటే పొన్నలూరు మండలానికి షాడో ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు అయితే పొన్నలూరు మండలంలో పెదరెడ్డి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డికి ఎన్నికల ముందు ఏఎంసీ చైర్మన్ ఇస్తామని హామీ ఇచ్చారని మండలం ప్రజలు చర్చించుకుంటున్నారు. కర్ణ కోటిరెడ్డి మండలంలో రెడ్డి సామాజవర్గంలో గట్టిపట్టు ఉన్న వ్యక్తి గతంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్ష పదవికి కోసం గట్టి ప్రయత్నం చేశారు. అయితే చివరి నిమిషంలో తన పేరు పక్కనపెట్టి కొండ్రగుంట శ్రీనివాస్ పేరును ప్రకటించారు ప్రస్తుతం ఏఎంసీ చైర్మన్ తనకే ఇస్తారని ఆశా భావంతో కర్ణ కోటిరెడ్డి రేసులో ఉన్నారు. అలాగే కొండ్రగుంట శ్రీనివాసులు తనకి ఏఎంసీ చైర్మన్ ఇస్తారని గట్టిధీమాతో ఉన్నారు అలాగే జనసేన పార్టీ నుంచి కనపర్తి మనోజ్ బిజెపి పార్టీకి చెందిన పెరిక లక్ష్మణ్ ఏఎంసీ చైర్మన్ పదవిలో కోసం రేసులో ఉన్నారు. కుర్చీ ఎవరికి దక్కుతుందో ఉత్కంఠగా ఉన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి సర్కిల్ ఇనిస్పెక్టర్ ఎం. సుబ్బారావు గురువారం పోలీస్ స్టేషన్‌లో విశాలాంధ్ర క్యాలెండరు ఆవిష్కరించారు. తదనంతరం యాపిల్ గ్రానైట్స్ అధినేత శిద్దా సూర్యప్రకాశరావు విశాలాంధ్ర క్యాలెండర్‌ను చిన్న తిరుమల అయిన అగ్రహారంలో ఆవిష్కరించారు. విశాలాంధ్ర రిపోర్టర్ రాఘవ, గుర్రం హరి, పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు జీవనపత్రాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - బాపట్ల : 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పింఛనర్లందరూ తమ జీవనపత్రాలు (లైవ్ సర్టిఫికెట్లు) సమర్పించేందుకు జిల్లాలోని అన్ని ఖజానా కార్యాలయాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బాపట్ల జిల్లా ఖజానా లెక్కల అధికారి ఎ. జగన్నాథరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా పదవీవిరమణ చేసి జిల్లాలోని ఖజానా కార్యాలయాల ద్వారా పింఛను పొందుతున్న ప్రతి ఒక్కరూ 2025 జనవరి ఒకటి నుండి 2025 ఫిబ్రవరి 28 లోపు లైఫ్ సర్టిఫికెట్లు ఆన్లైన్లో సమర్పించాలని కోరారు. జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా వీటిని స్వీకరించడం జరుగుతుందన్నారు. బయో మెట్రిక్ సదుపాయం కలిగిన ప్రతి నెట్ సెంటర్ల ద్వారా వీటిని సమర్పించవచ్చని, అన్ని ఖజానా కార్యాలయాలతోపాటూ, పెన్షనర్ అసోసియేషన్ కార్యాలయాల్లోనూ ఈ సదుపాయం అందుబాటులో ఉందన్నారు. వేలి గుర్తులు లభ్యంకాని పింఛనర్లకు ఐరిస్ మెషీన్లు ఖజానా కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కదల్లేని పరిస్థితుల్లో ఉన్న పింఛనర్ల జీవనపత్రాలు ఖజానాధికారులే స్వయంగా పరిశీలించి ఆమోదిస్తారన్నారు. నిర్దేశించిన గడువులో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించని వారి పెన్షను ఏప్రిల్ 1 నుండి నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. సకాలంలో జీవన పత్రాలు సమర్పించి ఖజానా శాఖకు సహకరించాలని కోరారు.

పుల్లలచెరువు మండల బీజేపీ అధ్యక్షుడిగా రామేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : బుధవారం పుల్లలచెరువు మండలంలోని చాపలమడుగు గ్రామంలో శివాలయం వద్ద రాష్ట్ర జిల్లా బిజెపి పార్టీ ఆదేశాలనుసారం మండల బిజెపి పార్టీ ఎన్నికల అధికారి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రు పిచ్చయ్య ఆధ్వర్యంలో బిజెపి పుల్లల చెరువు మండల అధ్యక్ష ఎన్నికలను నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని పార్టీ క్రియాశీలక సభ్యులు మరియు భూత అధ్యక్షులు నాయకులు పాల్గొని అధిక సంఖ్యలో నాయకులు రామేశ్వర్ రెడ్డికి ఎన్నికలలో మద్దతుతెలపడం జరిగింది. అనంతరం బిజెపి పార్టీ మండల ఆర్వోకొండ్రుపిచ్చయ్య నారు రామేశ్వర్ రెడ్డి పుల్లలచెరువు బిజెపి మండల అధ్యక్షుడిగా సభ్యుల మధ్యలో ప్రకటించడం జరిగింది. బిజెపి జిల్లా కార్యదర్శి గుండారపు ఈశ్వర్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నక్క యోగేశ్వరరావు, చిన్న యోగయ్య వెంకటేశ్వర్ రెడ్డి కవలకుంట వెంకటరెడ్డి నాయుడుపాలెం గాలిరెడ్డి రెడ్డి ఎల్లారెడ్డి చాపల మడుగు సుబ్బయ్య , సోము, సుబ్బా నాయక్, ఆంజనేయులు వెంకటేశ్వర్లు శ్రీను యాదవ్, బలరామయ్య, స్వామి, మరి అన్న, నాశనం మస్తాన్, వెంకటయ్య, అబ్దుల్లా, ఇమామ్ భాష, వెంకటనారాయణ, మధు, శివ కోటేశ్వరరావు, శ్రీరామ్, మనోజ్, ఆనంద్‌పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం ప్రత్యేక శానిటేషన్ డే

విశాలాంధ్ర - బాపట్ల : డ్రైడే ఫ్రైడే కార్యక్రమం బాపట్ల పురపాలక సంఘంలో సచివాలయ శానిటేషన్ సెక్రటరీలతో,ఏఎన్ఎంలతో కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్.జి.రఘునాథరెడ్డి సమావేశం నిర్వహించారు.పట్టణ పరిధిలో కొబ్బరిబోండాలలో నీరు నిలిచియుండే అవకాశం ఉన్నందున యాజమానులు గమనించి వాటిని తొలగించుకోవాలన్నారు.అలాగే కూలర్లు,టైర్లలో నీరు నిలిచి అవకాశమున్నందున వాటిలోని నీటి నిల్వలను తొలగించాలన్నారు. గృహ యజమానులు జాగ్రత్తలు తీసుకొని ప్రతి శుక్రవారంను డ్రైడేగా పాటించి డెంగ్యూ నుండి రక్షణ పొందాలన్నారు.

బెల్ట్ షాప్‌పై దాడి

విశాలాంధ్ర - వేమూరు : గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై గురువారం దాడులు నిర్వహించడం జరిగిందని ఎక్సైజ్ సర్కిల్ ఇనిస్పెక్టర్ రవికుమార్ తెలియజేశారు.కొల్లూరు మండలంలోని పెదలంక గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి ఎనిమిది మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిఐ వివరించారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై జగదీష్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు చందోలు ఎస్సై ఆర్.స్వామి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నడిముల్లాయపాలెం గ్రామానికి చెందిన మహమ్మద్ సిరాజ్ ఇంటి నిర్మాణం కోసం అప్పులు చేసినట్లు అప్పులను తీర్చలేక ఇంటి నుంచి గత సంవత్సరం డిసెంబరు 30వ తేదీన సాయంత్రం 5 గంటల సమయంలో వెళ్లిపోయినట్లు భార్య మహమ్మద్ ఫర్వీన ఇచ్చిన రిపోర్టుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. 9440900871 నెంబర్ కు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

రేపటి నుంచి జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం

విశాలాంధ్ర - బాపట్ల : జూనియర్ కళాశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్నం భోజనాన్ని ప్రభుత్వం అందించనుందని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ అత్యవసర సమావేశం నిర్వహించారు. జిల్లాలో 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయని చెప్పారు. వీటిల్లో 1,971 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నారన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పి ఎర్రయ్య, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ ఎం నాగిరెడ్డి, పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్ పాల్గొన్నారు.

చందోలు గ్రూపు దేవస్థానముల ఈవోగా ఘంటసాల

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రూపు దేవస్థానములలో ఈవోగా పనిచేస్తున్న కె.నాగేశ్వరరావు రిటైర్ అయ్యారు.ఆయన స్థానంలో ఈవోగా డాక్టర్ ఘంటసాల నరసింహమూర్తిని నియమిస్తూ ఆ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఆదేశాలు జారీ చేశారు. నరసింహమూర్తి ఇప్పటికీ ఐదు సార్లు ఈ గ్రూపులో ఈవోగా పని చేశారు.ప్రస్తుతం ఆరవసారిగా నియామకం కావడం గమనార్హం.

రైతుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వం లక్ష్యం

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : రైతుల సమస్యలను పరిష్కారం చేయటమే ఎన్డీయే కూటమి లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గురువారం కొమరోలు పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ భూ వివాదాలతో రైతులు అల్లాడుతూ సతమతం అవుతున్నారని వైసీపీ పాలనలో రీ సర్వేలు, భూ వివాదాలు మరింత పెరిగాయని వాటి పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయిందన్నారు. గత వైసీపీ పాలనలో జరిగిన తప్పిదాలను పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను ప్రారంభించటం జరిగిందన్నారు. రైతులు తమ పంట పొలాలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చునని ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో రాత పూర్వకంగా అందచేసిన అర్జీలను పరిశీలించి వాటిని వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

కె.మార్ట్ ప్రారంభం

కొమరోలు గ్రామంలో పిడతల చంద్రశేఖర్‌రెడ్డి మరియు రాజా భరత్ కుమార్ రెడ్డిలు నూతనంగా ఏర్పాటు చేసిన కె మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమరోలు పట్టణంలో ప్రజలకు అందుబాటు ధరలతో నాణ్యమైన వస్తువులను అందించే కె మార్ట్‌ను ప్రారంభించటం చాలా శుభపరిణామమని, మంచి గుర్తింపుతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద అలవలపాడు సచివాలయాన్ని స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పథకాల జాబితాల ప్రదర్శన రికార్డులు సిబ్బంది హాజరును పరిశీలించారు. సచివాలయంలో ఉన్న సిబ్బందితో ఎంఎస్ఎంయు మిస్సింగ్ సిటిజెన్ హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ సర్వే ఈకేవైసీ సర్వేల పురోగతి వివరాలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకున్నారు. అలాగే ఎక్కడైతే పురోగతి తక్కువగా ఉన్నదో అక్కడ పురోగతి నూరు శాతం సాధించాలన్నారు సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని సమయపాలన పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సర్వే త్వరగా పూర్తిచేయాలని సిబ్బందికి ఒక సూచనలు సలహాలు జారీ చేశారు. ఎంపీడీవో వెంట పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించుకోవాలి

విశాలాంధ్రకొమరోలు : గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొమరోలులో పాఠశాల యాజమాన్య కమిటి మండల స్థాయిలో ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బొర్రా వెంకటరత్నం మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో పాఠశాల యాజమాన్య కమిటీ పాత్ర, బాధ్యతలు గురించి ఈ సమావేశంలో వివరించారు. 4వ తేది ఉదయం కొమరోలు మండలంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు అన్నియు పాఠశాల స్థాయి సమావేశములను ప్రధానోపాధ్యాయులు నిర్వహించాలని, పాఠశాల అభివృద్ధి కొరకు అందరు ఆలోచించి, చర్చించి ఒక ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల విద్యాశాఖాధికారి - 1 కావడి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి శాఖాధికారి -2 బొర్రా వెంకటరత్నం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీనగరం ప్రధానోపాధ్యాయుడు డి.గురుస్వామి, తాటిచర్ల మోటు ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసరెడ్డి, రాజుపాలెం ప్రధానోపాధ్యాయులు గ.రైశేఖర్, కె.జి.బి.వి. రాజుపాలెం యస్. ఒ. సులోచన, ప్రధానోపాధ్యాయులు, యస్.యమ్.సి. చైర్మన్ లు, యమ్.ఐ.యస్. కోఆర్డినేటర్ పి.వెంకటేశ్వర్లు, సి.ఆర్.పి.లు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీలకు శిక్షణ

విశాలాంధ్ర-కంభం : పట్టణంలోని స్థానిక వాసవి విద్యా సంస్థల ప్రాంగణంలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీలకు, ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డివైఈఓ.శామ్యూల్ జాన్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీల విధులను, బాధ్యతలను గుర్తుచేశారు. ప్రధానోపాధ్యాయులు,పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యుల సమన్వయంతో పాఠశాలల సమగ్ర అభివృద్ధిని సాధించేందుకు ఈ శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. రిసోర్స్ పర్సన్, పి.ఎన్ కల్వ జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శామ్యూల్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా విధులను, విద్యాహక్కు చట్టాలను, విస్తృత సమావేశాల ఆవశ్యకతను వివరిస్తూ అందరికీ అవగాహన కల్పించారు. యాజమాన్య కమిటీల భాగస్వామ్యం,అంచనాలు,అభివృద్ధి ప్రణాళికల గురించి తెలుపుతూ పాఠశాలల సమగ్ర స్వరూపాన్ని సభ్యులకు వివరించారు.మండల విద్యాశాఖాధికారులు బి. మాల్యాద్రి, టి. శ్రీనివాసులు మాట్లాడుతూ బడి మనదే, బాధ్యత మనదేనంటూ, యాజమాన్య కమిటీలు, ఉపాధ్యాయులు సమిష్టి కృషితో పాఠశాల ప్రగతికి సోపానాలు వేయాలన్నారు. ఆర్పీలు శ్రీ లంకా. నరసింహారావు, పి.త్రివిక్రమరావు, మండల సమన్వయకర్త చిన్ని, పద్మావతీదేవి, సిఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల స్థాయి పాఠశాల యాజమాన్య కమిటీ మరియు ప్రధానోపాధ్యాయుల ఒకరోజు శిక్షణా కార్యక్రమం మండల విద్యా శాఖ అధికారి ఎం జె ఇందిరా ప్రసాద్ అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుల్లలచెరువు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం గురించి ఎంఇఒ-2 ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ పాఠశాల పట్ల సహృదయం తో సహకరించి పాఠశాల అభివృద్ధిని పెంపొందించడం మీ బాధ్యత ,ఉపాధ్యాయులతో సమన్వయం తో పాఠశాల అభివృద్ధిని పెంపొందించాలన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ పుల్లలచెరువు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ లు ఎల్ల వేళలా విద్యార్థుల అభివృద్ధికి పాటుపడగలరని అది మీ పిల్లల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని సహకరించాలని తెలియజేసారు. ముటుకుల ప్రధానోపాధ్యాయులు రాఘవరెడ్డి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ పాఠశాల లో ఉన్న సమస్యలు పరిష్కరించి మనపిల్లలకోసం మనం ఏమిచేయగలమో ఆలోచించాలి అని, ఇలా చేయడం వలన మన పిల్లల భవిష్యత్తు ఎంతో ఉన్నతం గా అభివృద్ధి చెందుటకు సహాయపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఇందిరా ప్రసాద్, రిసోర్స్ పర్సన్ అయిన అర్ మోహన్ బాబు, వి కోటేశ్వరరావు, యన్ రమణ కె .క్రుష్ణయ్య ఓ వెంకట నరసయ్య మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

యశోదకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-దర్శి : దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యశోదకు ఆర్థిక సాయం అందజేశారు. ఎర్రబనపల్లి గ్రామ పంచాయతీలోని, అగ్నిపురి ఎస్సీ కాలనీకి చెందిన గుంటూరు యశోద అనే మహిళ 108 లో ప్రసవం చెంది ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఆ తల్లి, కూతురు దర్శి ప్రభుత్వాసు పత్రిలో చికిత్స పొందుతుంది. సమాచారాన్ని అందుకున్న గొట్టిపాటి లక్ష్మి మానవత్వంతో ఆర్థిక సహాయం, దుస్తులను పంపిణీ చేశారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలంలో మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న ఆర్ శ్రీనివాసులు కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్స్ అందజేయటం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారులు సంజీవి అన్నారు. గురువారం రాచగుండ్ల భవాని జ్ఞాపకార్థంగా కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ బి సుజాత అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం విద్యాభివృద్ధికి సహాయం చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని వారు ఉత్తమ పౌరులుగా తయారై దేశ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుపల్లి పెదఇర్లపాడు పెద అలవలపాడు ప్రధానోపాధ్యాయులు టి అంజలి దేవి ఎస్ కె సుభాని సిహెచ్ సుబ్రమణ్యం పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పొన్నలూరు : గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై అనుక్ చేతుల మీదుగా విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ దినపత్రిక ఉంటుందని ఆయన అన్నారు. అలాగే మండలంలోని ప్రజలు కొత్త సంవత్సరం అంతా క్షేమంగా ఉండాలని సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకుడు కర్ణ కోటిరెడ్డి, మండవ మాధవ, విశాలాంధ్ర రిపోర్టర్ అజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-కొల్లూరు : ఎస్టీయూ కొల్లూరు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ ప్రక్రియ మండల కేంద్రం కొల్లూరులో నిర్వహించారు. గురువారం కొల్లూరు బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖాధికారులు ఐ. వెంకటేశ్వర్లు, వీఎస్. జ్యోతిల చేతుల మీదుగా డైరీలు, క్యాలెండర్లు, స్టిక్కర్లు, జీఓ బుక్, పాకెట్ బుక్స్‌తోపాటు, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో రూపొందించిన పదోతరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరించి పలువురికి అందజేశారు. ఈసందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు, విద్యారంగ అభివృద్ధి కోసం అనాధిగా ఎస్టీయూ ఎనలేని పోరాటాలు చేస్తూ పలు ఉపాధ్యాయ సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్. ఉషాకుమారి, ఎస్టీయూ మండల అధ్యక్షుడు జి. రాజేంద్రకుమార్, ప్రధానకార్యదర్శి కె. నాగరాజు, ఆర్థిక కార్యదర్శి ఎన్ఎస్ఆర్. కృష్ణారావు, జిల్లా కౌన్సిలర్ బి. శ్రీనివాసరావు, నాయకులు కిషోర్ బాబు, దేవిడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మొద్దు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పోలీసు ఉద్యోగం కోసం తీవ్రంగా శ్రమిస్తున్న అభ్యర్థులు దళారుల మాయలో పడి ఎవ్వరూ మోసపోవద్దు అని చీరాల రూరల్ ఈపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్ అన్నారు.ఈపురుపాలెం బాయ్స్ ఉన్నత పాఠశాల మైదానంలో పోలీసు ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మోసకార్ల మాటలు నమ్మి ఇబ్బందులు పడవద్దన్నారు. అభ్యర్థుల ఎంపిక పార దర్శకంగా జరుగుతుందని,పుకార్లను నమ్మవద్దని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది,అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : బాలల హక్కులను పరిరక్షించవలసిన అవసరం ఉందని మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ చిలుకూరి గోపి అన్నారు.స్థానిక విద్యావనరుల కేంద్రంలో పాఠశాల యాజమాన్య కమిటీలు,పాఠశాలల అభివృద్ధికి సంబంధించిన వ్యవహారాలపై ఒక రోజు శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు.వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా పాఠశాలల్లో జరిగే సమావేశాల్లో ఎస్ఎంసి చైర్మన్లు కీలకంగా వ్యవహరించాలన్నారు.పాఠశాలల్లో జరిగే అన్ని కార్యక్రమాలు విజయవంతంగా జరగటానికి, టీచర్లు,యాజమాన్య కమిటీలు,ప్రజల భాగస్వామ్యంతో సమన్వయంగా పనిచేయాలన్నారు. రిసోర్స్,పర్సన్స్ పాఠశాలల పట్ల ఎస్ఎంసిల బాధ్యతలను గురించి వివరించారు. రిసోర్స్ పర్సన్స్ నాగిరెడ్డి,షఫీ భాషా,బి.శ్రీనివాసరావు,సిఆర్‌పిలు ప్రేమ్‌కుమార్,మస్తాన్ వలి,యూసఫ్ ఉన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఎస్ఎంసి చైర్మన్లు పాల్గొన్నారు.

దరఖాస్తుల విచారణకు అనుమతి ఇవ్వండి

విశాలాంధ్ర - బాపట్ల : దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి రూ.15వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న వారి ధ్రువీ కరణ పత్రాలను నిశితంగా పరిశీ లించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్య దర్శి ఎంటి కృష్ణ బాబు,సెర్ప్ సీఈవో వీర పాండ్యన్ తెలిపారు.రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వ హించారు.వీక్షణ సమా వేశానికి జిల్లా నుంచి కలెక్టర్ జె.వెంకట మురళి హాజరయ్యారు. దరఖాస్తులు చేసుకున్న మంచం పట్టిన వ్యాధి గ్రస్తుల దరఖాస్తుల విచారణకు అనుమతులివ్వాలని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. తొలుత వారు మాట్లాడుతూ నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కృష్ణబాబు తెలిపారు.అందులో భాగంగా పరిశీలన చేపడుతున్నా మన్నారు. ఇందుకోసం వైద్య బృందా లను నియమిస్తామన్నారు.సధరమ్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాల న్నారు.పరిశీలన కొరకు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు.నకిలీ ధ్రువీకరణ పత్రాలు,ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వా ల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకంగా నియమించిన వైద్య బృందాలకు సహాయ సహకారాలు అందించ డానికి సచివాలయాల డిజిటల్ అసి స్టెంట్లను నియమించాలన్నారు. వారి ద్వారా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించాలన్నారు.అనర్హులుంటే వారి వివరాలను సంబంధిత వైద్యాధి కారులు తక్షణమే యాప్‌లో నమోదు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్.విజయమ్మ,డిసిహెచ్ఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ శేషుబాబు,గుంటూరు జెడ్‌పి డిప్యూటీ సీఈఓ కృష్ణ, డిఆర్‌డిఏ అధికారులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఈ నెల 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పేదలకి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ లబ్ధిదారులతో ధరఖాస్తులు ఇప్పసున్నట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెబి శ్రీధర్ తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,జగనన్న నివేశన స్థలాల లబ్ధిదారులకు పట్టణాల్లో సెంటుకు బదులుగా రెండు సెంట్లు,గ్రామాల్లో ఇచ్చిన సెంటున్నరకు బదులుగా మూడు సెంట్లు స్థలాలు కేటా యించాలన్నారు.పేదలకి గృహ నిర్మాణాలకు ఒక్కో గృహానికి రూ.5 లక్షలు కేటాయించాలని కోరుతూ దరఖాస్తులు పూర్తి చేయించి సచివాలయాల్లో ఇవ్వాలని,ఈ నెల 10వ తేదీన రాష్ట్ర వ్యాపితంగా మండల తహశీల్దారు కార్యాల యాల వద్ద ధర్నాలు నిర్వహించి తహసీల్దారులకు అర్జీలు సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,సిపిఐ రాష్ట్ర సమితులు పిలుపును ఇచ్చాయి న్నారు.బికేయంయు,సీపీఐ రాష్ట్ర సమితుల పిలుపు మేరకు జిల్లాలో ఇళ్ల స్థలాలు కోరుతూ సచివాలయాల్లో దరఖాస్తులు పెట్టించి ది.ఈ నెల 10న మండల తహశీల్దారు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘ బాధ్యులు మండ లాలలో సీపీఐ బాధ్యులను కలుపుకొని ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తులు లబ్ధిదారులతో పాటించాలని కోరారు.

బీహార్ గవర్నర్‌ను కలిసిన అన్నం సతీష్

విశాలాంధ్ర - బాపట్ల : బీహార్ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను భారతీయ జనతా పార్టీ నేత,ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ గురువారం కలిసి అభినందనలు తెలియజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా కేరళ రాష్ట్ర గవర్నర్‌గా ఉన్న ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను కేంద్ర ప్రభుత్వం నూతనంగా బీహార్ గవర్నర్‌గా నియమించింది.గవర్నర్ ప్రమాణ స్వీకారానికి మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌కు ప్రత్యేక ఆహ్వానం రావడంతో బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో బీహార్ రాజభవన్‌లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకారానికి అన్నం సతీష్ హాజరై గవర్నర్‌కు అభినందనలు తెలియజేశారు.

పాఠశాలల అభివృద్ధిలో కమిటీలు కీలకం

విశాలాంధ్ర - నిజాంపట్నం : పాఠశాలల అభివృద్ధిలో పాఠశాల యాజమాన్య కమిటీలది కీలక పాత్ర అని మండల విద్యాశాఖ అధికారులు ఆర్.శోభాచంద్,శేషు గోపాలం అన్నారు. గురువారం నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ)లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉపాధ్యాయులు సమన్వయంతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు,నిర్వహించే బాధ్యతలు,పాఠశాల అభివృద్ధి,సామాజిక తనిఖీ,బాలల పరిరక్షణలపై ఆర్పీలు డి.హరిబాబు,జె.వినయ్ కుమార్, రాజ్య లక్ష్మి, హుస్సేన్ శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

లెక్చరర్ ఐవిఎన్ఆర్ మృతి

విశాలాంధ్ర-మార్కాపురం : ఎస్‌వికెపి కళాశాలలో దాదాపు 30 సంవత్సరాలకు పైగా భౌతిక శాస్త్రం అధ్యాపకులుగా పనిచేసి వేలమంది విద్యార్థులను తీర్చి దిద్దిన ఇమ్మడిశెట్టి వెంకట నరసింహారావు (ఐవియన్ఆర్) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఫిజిక్స్ మరియు సైన్స్ సోషియాలజీలకు సంబంధించి విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా బూన్, అపోలో పబ్లిషర్స్ ద్వారా గైడ్స్, టెస్ట్ పేపర్ మరియు మోడల్ పేపర్ స్వంతంగా ప్రచురించి రాష్ట్ర వ్యాప్తంగా సైన్స్ ఐకాన్ అయ్యారు. ఉయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఒక కుమార్తె అమెరికాలో స్థిరపడినారు. ఈయన పార్థివ దేహాన్ని పలువురు పట్టణంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, విద్యను అభ్యసించిన శిష్యులు దర్శించి నివాళులర్పించారు.

విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల : దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025లో భాగంగా మండల స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన చీరాలలోని కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం చీరాల ఎంఈఓ-2 పి.సుధారాణి ప్రారంభించారు.మండలంలోని 8 పాఠశాలల విద్యార్థులు పాల్గొని వారి ప్రాజెక్టులను ప్రద ర్శించారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతగా గీతా యంగ్ సైంటిస్ట్ అధ్యక్షులు పలివేటి మురళీకృష్ణ వ్యవహరించా రు.పాఠశాలప్రధానో పాధ్యాయులు టి.కృష్ణ మోహన్‌రావు జిల్లా సైన్స్ కో-ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి,యన్నం యలమందేశ్వరరావు,గైడ్ టీచర్లు పాల్గొన్నారు. విజేతలకు ప్రశంస పత్రాలు అందజేశారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో శు క్రవారం జరిగే జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొ నాలని ఎంఈఓ సుధారాణి సూచించారు. మండల స్థాయి విజేతలుగా జిల్లా పరిషత్ హైస్కూల్ బాలికలు ఈపురుపాలెంకు చెందిన జి.అక్షయ,కె.తేజశ్రీ,సిహెచ్ కల్పన నిలిచారు.